క్లుప్తంగా

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు



నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

గుంతకల్లుటౌన్: డిగ్రీ ఫైనలియర్‌లో ప్రతిభ చాటిన ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మీనా, అంజలి, నీలుఫర్, ఐశ్వర్యకు మంగళవారం పూర్వ విద్యార్థులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కృష్ణ సింగ్, కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రొఫెసర్ గిరిధర్ మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, అధ్యాపకులు నారాయణ, భీమలింగయ్య, వనజ పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

గుంతకల్లు: స్థానిక శంకరనందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో బుధవారం డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్(హైదరాబాద్) ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.గోపాల్ మంగళవారం తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. 2018 నుంచి 2023 వరకు డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో, ఆధార్, సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

మహిళల భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న సీఐ హమీద్‌ఖాన్

తాడిపత్రి అర్బన్: స్థానిక ఆసుపత్రిపాలెంలోని మహిళలకు మంగళవారం సాయంత్రం అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా చట్టాలు, నిబంధనలను తెలియజేశారు. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా అధిగమించాలో, అధికారుల సాయం ఎలా పొందాలో ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఏ సమస్య ఎదురైనా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు మహిళా పోలీసులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని మార్నేపల్లి గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై బైక్‌పై నుంచి పడి విద్యుత్ ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు.. గుంతకల్లు డీ2 ఏఈ రఘునాథ్, లైన్‌మెన్ నబీరసూల్ గుంతకల్లులో విధులు నిర్వహిస్తారు. సోమవారం అర్ధరాత్రి గుంతకల్లు నుంచి గుత్తికి బైక్‌పై బయలుదేరారు. మార్నేపల్లి శివారులో బైక్ అదుపు తప్పికిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని 108లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైనేజీల పరిశీలన



19వ వార్డులో డ్రైనేజీని పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 17, 18, 19వ వార్డుల్లో డ్రైనేజీలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. వార్డుల్లో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని ఫిర్యాదు అందడంతో కమిషనర్ డ్రైనేజీ పరిస్థితిపై ఆరా తీశారు. వారంలో రెండు సార్లు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని శానిటరీ అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వకర్మ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రమాణం చేస్తున్న విశ్వకర్మ నూతన కమిటీ సభ్యులు

గుంతకల్లు: పట్టణంలోని యల్లమ్మగుడి ఆవరణలో మంగళవారం విశ్వకర్మ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సంఘం పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా కే.రవి ఆచారి, వీ.నటేష్, గౌరవాధ్యక్షులుగా కే.రామాచారి, కే.ఆర్.ఈశ్వరయ్య, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, కృష్ణాచారి, సంజీవయ్య, మురళీ, వెంకటరమాచారి, కే.ఈశ్వరచారి, సభ్యులుగా మరో 30 మంది ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పేద విశ్వకర్మ కుటుంబాలకు 25 కేజీల బియ్యం, 3 కేజీల కందిబ్యాళ్ల చొప్పున పంపిణీ చేశారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డితోనే పేదల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం కొర్రపాడు గ్రామంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కొర్రపాడు వాసులు టపాసులు పేలుస్తూ పూల మాలలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు గ్రామస్తులు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర ద్వారా రాష్ట్రంలో పేద ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారన్నారు. పేదలను ఆదుకోవాలనే లక్ష్యంతోనే నవరత్నాల పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో నేరుగా ప్రజలకు పథకాలు సేవలు అందిస్తున్నారన్నారు. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఆలూరి రమణారెడ్డి, కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, రాధా మనోహర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ యువనేత ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, ఎంపీడీఓ తేజోత్స్న, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, సర్పంచులు పార్వతి, శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఆగ్రోస్ రామకృష్ణారెడ్డి, రెడ్డప్ప, నాగేష్, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, నాగ, నాగరాజు, కాటమయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు అర్జీల రూపంలో అందించండి



మాట్లాడుతున్న ఆర్డీఓ రవీంద్ర

గుంతకల్లు రూరల్: ఓటరు జాబితా, ఓటరు నమోదు, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు తదితర వాటిపై అభ్యంతరాలను అర్జీల రూపంలో అందజేయాలని ఆర్డీవో రవీంద్ర వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి మృతుల వివరాలు, శాశ్వత మైగ్రేషన్‌లో ఉన్న వారి పూర్తి వివరాలు సేకరించారన్నారు. వీటితో కూడిన ఓటరు జాబితాను ఈనెల 27న ప్రచురిస్తామని తెలిపారు. ప్రచురించిన ఓటరు జాబితాపై అభ్యంతరాలను వచ్చే ఏడాది జనవరి 5 వరకూ స్వీకరిస్తామని, వాటిని బీఎల్వోలు మరోసారి పరిశీలించి జాబితాలో మార్పులు చేస్తారన్నారు. ఒక పోలింగ్ బూత్‌లో ఓటర్లు ఆ పోలింగ్ బూత్ పరిధిలోనే సాధారణ నివాసం కలిగి ఉండాలన్నారు. అలాకాకుండా ఆస్తులు ఇతరత్రా ఉన్నంత మాత్రాన వారు పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్లు కారన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు, అక్కడే ఓటరు నమోదు చేపడతామన్నారు. పోలింగ్ బూత్‌కు రెండు కిలోమీటర్లకు పైగా దూరం ఉన్న ఓటర్ల కోసం ప్రత్యేకంగా పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామన్నారు. తహసీల్దార్లు ప్రతాప్‌రెడ్డి, మహబూబ్ బాషా, డీటీ లక్ష్మీనారాయణ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు



పుప్పాలలో పర్యటిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్ష వర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పుప్పాల గ్రామంలో జనచైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటికీ వెళ్లి పథకాలను వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలను దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నేత బాలా రమేష్ బాబు, స్థానికులు నాయకులు చలమారెడ్డి, నాయక్, దొడ్డి దేవేంద్ర, లక్ష్మి రంగారెడ్డి , రాజు, ఈశ్వర రెడ్డి, ప్రసాద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేకుండా ఆందోళనలు చేస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఎస్పీ నరసింగప్ప

గుంతకల్లు రూరల్: ఐఓసీ డ్రైవర్లు, క్లీనర్లు ముందస్తు సమాచారం లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు వంటివి చేపడితే చర్యలు తప్పవని డీఎస్పీ నరసింగప్ప హెచ్చరించారు. పార్కింగ్ విషయమై గుంతకల్లు మండలం నక్కనదొడ్డి వద్దనున్న ఐఓసీ ముందున్న హోటల్ నిర్వాహకుడితో ఈనెల 5న ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్, క్లీనర్స్ ఘర్షణకు దిగారు. మరుసటి రోజు డ్రైవర్లు, క్లీనర్లు అందరూ కలిసి దాదాపు మూడున్నర గంటల పాటు ఐఓసీ ముందు ధర్నా నిర్వహించారు. దీంతో ఐఓసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈవిషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఐఓసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం ఐఓసీ చీఫ్ డిపో మేనేజర్ నవీన్‌కుమార్ మరికొంతమందితో కలిసి డీఎస్పీ డీజిల్ ట్యాంకర్స్ ఓనర్స్, అసోషియేషన్, డ్రైవర్స్ క్లీనర్స్ అసోసియేషన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. రూరల్ సీఐ మహేశ్వరరెడ్డి, ఎస్సై సురేష్, ఐఓసీ సీనియర్ మేనేజర్ డీఎఎస్ ప్రసాద్, హరికృష్ణ చరణ్, ఐఓసీ లైసెనర్ జీఏ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చుక్కలూరులో ఎమ్మెల్యే పర్యటన

తాడిపత్రిటౌన్: చుక్కలూరు గ్రామంలో బుధవారం 10 గంటలకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించనున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాలను ప్రారంభించనున్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

ఇన్‌చార్జ్ ఏఓగా కిరణ్‌కుమార్‌రెడ్డి

పుట్లూరు: ఇన్‌చార్జ్ మండల వ్యవసాయ అధికారిగా కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాడిపత్రి ఏడీఏ కార్యాలయంలో టెక్నికల్ ఏఓగా ఉన్న ఈయనకు పుట్లూరు వ్యవసాయ అధికారిగా అదనపు బాధ్యతలు అందించినట్లు ఏడీఏ చెంగళరాయుడు తెలిపారు.

విద్యుదాఘాతంతో ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడిన శివ

గుత్తి రూరల్: ఊటకల్లు గ్రామంలో విద్యుదాఘాతంతో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన శివ ట్రాక్టర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. మంగళవారం ట్యాంకర్‌లో నీటిని నింపుకునేందుకు వెళ్లాడు. అయితే ట్యాంకు నిండిందో లేదో అని చూసేందుకు ట్యాంకర్‌పైకి ఎక్కాడు. ఈక్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. శివని స్థానికులు 108 వాహనం ద్వారా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలుకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేలుడు పదార్థాలపై జాగ్రత్తలు పాటించాలి



సాగర్ సిమెంట్ కర్మాగారాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ గంగయ్య

యాడికి: సిమెంట్ కర్మాగారాల్లోని మందుగుండు సామగ్రి నిల్వ ఉంచిన గదుల వద్ద జాగ్రత్తలు పాటించాలని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య కర్మాగారం యజమానులకు సూచించారు. మంగళవారం గుడిపాడులోని సాగర్ సిమెంట్ కర్మాగారం, బోయరెడ్డి పల్లె వద్ద ఉన్న పెన్నా సిమెంట్ కర్మాగారంలో మందుగుండు నిల్వ ఉంచిన గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గదుల వద్ద భద్రతా ప్రమాణాలను పాటించాలన్నారు. అనంతరం యాడికి సర్కిల్ కార్యాలయం వద్ద తాడిపత్రి సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. మిస్సింగ్ కేసులపై టీములను ఏర్పాటు చేసి చేధించాలన్నారు. రాత్రి పూట గస్తీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీఐ శంకర్‌రెడ్డి, ఎస్‌ఐలు గురుప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సేవాలాల్ బోధనలు తెలియజేయాలి



ఆలయంలో సీతా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కేఎస్ఎన్.సింగ్

గుత్తి రూరల్: బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి సీతా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కేఎస్ఎన్.సింగ్ పేర్కొన్నారు. మంగళవారం సేవాగఢ్ సంత్ సేవాలాల్ మహారాజ్, మాతా జగదాంబ ఆలయాలను కేఎస్ఎన్.సింగ్, సౌమ్య దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆయనకు అర్చకులు, బంజారా నేతలు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో నగారాను మోగించి బంజారా సంప్రదాయం అయిన అర్దాస్, మహాభోగ్ నిర్వహించారు. అనంతరం కేఎస్ఎన్.సింగ్ మాట్లాడుతూ సేవాలాల్ బోధనల ద్వారా అనేక విషయాలను తెలుసుకున్నానన్నారు. సేవాలాల్ ట్రస్టు ప్రతినిధులు తులసిదాస్‌నాయక్, సుబ్రమణ్యంనాయక్, కొర్రా వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

బుక్కరాయసముద్రం: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బుధవారం మండల కేంద్రంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. మండల కేంద్రంలోని సచివాలయం-5లో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు.

ప్రమాదకరంగా రైల్వే బ్రిడ్జి



బ్రిడ్జిపై ఏర్పడిన గొయ్యి

తాడిపత్రిటౌన్: నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. అప్పటి పాలకుల అలసత్వంతో పనులు నాసిరకంగా చేపట్టడంతో తరచూ గోతులు ఏర్పడి వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. వివరాల్లో కెళితే.. పట్టణంలోని నందలపాడు వద్ద 2012-13లో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం ప్రభుత్వం దాదాపు 31 కోట్లు (భూసేకరణ, బ్రిడ్జి నిర్మాణం) మంజూరు చేసింది. దాదాపు 17 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. 2017లో ఆర్‌అండ్‌బీ నుంచి నేషనల్ హైవే (544డి)అధికారులకు అప్పగించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి రెండు నెలలకోసారి బ్రిడ్జి నిండా గోతులు పడటం అధికారులు పూడ్చడం పరిపాటిగా మారింది. బ్రిడ్జి నిర్మాణం నాసిరకంగా ఉండటంతో రోడ్డు కింద ఉన్న సిమెంట్ బెడ్‌పైకి నీరు చేరుతోందని దీంతో రోడ్డు కుంగిపోతోందని ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా ఖరీఫ్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు తప్పని సరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏఓ సోమశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఏఓ మాట్లాడుతూ మండలంలో పంట నమోదు కార్యక్రమం వంద శాతం పూర్తయిందన్నారు. పంట నమోదు చేసుకున్న 1,100 మంది రైతులు ఈ-కేవైసీ చేయించుకోలేదన్నారు. బుధవారం సాయంత్రంలోపు రైతులు ఆయా ఆర్బీకేల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని ఏఓ సూచించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

గార్లదిన్నె: కనంపల్లి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయభాస్కర్ తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తాడిపత్రిటౌన్: మండలంలోని చిన్నపోలమడ గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రంగారావు తెలిపారు. అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకొవాలన్నారు.

రేపు విశ్వరూప మహా పాదయాత్ర

తాడిపత్రి అర్బన్: ఈనెల 12న పట్టణంలో మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ చట్టబద్ధత కోసం నవంబర్ 7న హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నారన్నారు. మహాసభకు మద్దతుగా పాదయాత్ర చేపడుతున్నామన్నారు. నాయకులు పెద్దారాజు, సిబిరవి, కంబయ్య, నరసింహులు, తెల్లబల్ల శ్రీనివాసులు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని బ్రిడ్జి వద్ద మంగళవారం ఆటోలో నుంచి ప్రమాదవశాత్తు జారి పడి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు.. తుగ్గలి మండలం జొన్నగిరికి చెందిన ధరణి ఆటోలో వెనుక కూర్చొని గుత్తికి బయలుదేరాడు. అయితే ఆర్ఎస్‌లోని బ్రిడ్జి వద్ద జారి కింద పడ్డాడు. ప్రమాదంలో ధరణి గాయపడ్డాడు. ఆటోలో ఉన్న వారు అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా ఏకాదశి పూజలు



దేవతామూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

పామిడి: స్థానిక తగ్గు దేవాలయంలో మంగళవారం ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలోని శ్రీదేవి, భూదేవి సమేత స్వామి దేవతామూర్తుల విగ్రహాలను శోభాయానంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. అనంతరం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ప్రాకారోత్సవం చేశారు. ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మార్మోగింది.

నాటుసారా విక్రేత అరెస్టు



నాటుసారా స్వాధీనం చేసుకున్న సెబ్ పోలీసులు

గుత్తి: గుత్తి సెబ్ పరిధిలోని యాడికిలో మంగళవారం సెబ్ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసారాను విక్రయిస్తున్న రాజు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని నుంచి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు సెబ్ సీఐ వరలక్ష్మి తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుళ్లు రియాజ్, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరికీ వైద్యం అందించడమే లక్ష్యం



మందుల కిట్‌ను అందిస్తున్న రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల

శింగనమల: ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఇందు కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల అన్నారు. సీ.బండమీదపల్లిలో మంగళవారం సర్పంచ్ సరోజమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న వైద్యరంగానికి పెద్ద పీట వేశారని, అందులో భాగంగానే ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎంపీటీసీ రేణుకమ్మ, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, వైద్యాధికారి ఫిర్దోస్ బేగం పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: వెంకటరెడ్డిపల్లిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యులు లావణ, సుమన్, నవీన్ ఈఎన్‌టీ వైద్యులు భగీరథ వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, సర్పంచ్‌లు శ్రీదేవి, ఆంజనేయులు, ఎంపీటీసీ పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: పెద్దపప్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు కళ్యాణ్ కుమార్, ఉషారాణి రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య), మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ రామకృష్ణ ఎంపీటీసీ మేకల సరోజ పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని నం:5 గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. యాడికి, రాయలచెరువు పీహెచ్‌సీ వైద్యులు పరమేశ్వర, అప్పయ్య, ప్రత్యేక వైద్య నిపుణులు సాయిరాం, శ్రవంతి, కంటి వైద్య నిపుణుడు మధుసూదన్‌రాజు 350 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. సర్పంచు అనూరాధా, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు నాగరాజు, రామోహన్, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

యల్లనూరు: మండలంలోని బొప్పేపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని తహసీల్దారు సుమతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్యులు కీర్తన, లోకేష్ 200మందికి వైద్య పరీక్షలను చేసి మందులు అందించారు. ఎంఈఓ-2 పరమేశ్వరరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ రాము పాల్గొన్నారు.

గుత్తి రూరల్: తురకపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు సందీప్‌యాదవ్, దేవేంద్రనాయక్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. గ్రామస్తులకు సురక్ష హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు సుందరమ్మ, విజయలక్ష్మి, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంపీటీసీ సుమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి పాల్గొన్నారు.

పామిడి: రామగిరి గ్రామంలో మంగళవారం సర్పంచ్‌లు పార్వతిబాయి, వడ్డే లక్ష్మిదేవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు మనీషా, మాలతి, వంశీకృష్ణ, శివకార్తీక్ రెడ్డి, సుధాకర్ 411 మందికి పరీక్షలు చేసి మందులందించారు. జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, మండల స్పెషలాఫీసర్ అప్పాజీరావు, డీటీ జీ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్డీ బీవీ శశికళ పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : దిమ్మగుడి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు శ్రీనివాసబాబు, శ్రీనివాసులరెడ్డి, అమర్‌నాథ్ 392 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయి స్వామి వైద్యులు త్రివేణి, దివా, ఇద్రీస్ తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలంలోని కడవకల్లు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు 247 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి, వైద్యాధికారి శ్రీవాణి పాల్గొన్నారు.

గార్లదిన్నె: యర్రగుంట్ల గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్ క్రమం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. వృద్ధులకు వైఎస్సార్ కంటి వెలుగు కింద కళ్లద్దాలు పంపిణీ చేశారు. సర్పంచు శాంతప్ప, ఎంపీడీఓ విజయ భాస్కర్,ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, జిల్లా మలేరియా ఆఫీసర్ ఓబులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: కొర్రపాడు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్లు శ్రీహర్ష, వినోద్ 234 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ తేజోత్స్న, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నిక

గుంతకల్లుటౌన్: స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడిగా పల్లెబాబు చెర్రీ, కార్యదర్శిగా వెంకటేష్, కన్వీనర్‌గా శంకర్ తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

పామిడి: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం ఉంటుందని సీఐ ఎం రాజశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఆసక్తి కలవారు రూ.1000 ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు.